***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**ప్రచురణార్థం/ప్రసారార్థం :** **విజయవాడ,**

**తేది : 12 జూన్, 2022.**

మహ్మద్ ప్రవక్తకు వ్యతిరేకంగా విద్వేష వ్యాఖ్యలు చేసి, దేశంలో మత ఉద్రిక్తతలకు కారకులైన బిజెపి మాజీ మంత్రి అధికార ప్రతినిధులు నూపుర్ శర్మ, నవీన్ జిందాలను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ కేసును పక్కదారిపట్టించే చర్యలను ఖండిస్తున్నాయి.

ఈ విద్వేష వ్యాఖ్యలకు వ్యతిరేకంగా దేశీయంగానే కాక అంతర్జాతీయంగానూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. దేశ ప్రతిష్ట మంటగలిసింది. ఈ దారుణ పరిస్థితికి కేంద్ర ప్రభుత్వానిదే బాధ్యత.

బెంగాల్‌లో హౌరా, ఉత్తరప్రదేశ్, శ్రీనగర్, లూథియానా, అహ్మదాబాద్, నవీ బొంబాయి ప్రాంతాల్లో నిరసనలు, ఉద్రిక్త పరిస్థితులు నెలకొని, హింసాత్మక ఘటనలు చోటుచేసుకోవడం ఆందోళనకరం. జార్ఖండ్ రాజధాని రాంచీలో తుపాకీ కాల్పుల్లో ఇద్దరు మరణించడానికి, అనేకమంది గాయపడడానికి అధికారంలోనున్న బిజెపిదే బాధ్యత.

హింసాత్మక ఘటనలను ఆధారం చేసుకొని మతతత్వ శక్తులు మరింత పెచ్చరిల్లుతాయి. కావున పరిస్థితి మరింత దారుణంగా తయారవకుండా సామాజిక మాధ్యమాల్లో అవాంఛనీయ సమాచారాన్ని నమ్మకుండా ప్రజలంతా జాగ్రత్త వహించాలని వామపక్ష పార్టీలు కోరుతున్నాయి.

విద్వేష వ్యాఖ్యలు  చేసిన ఇద్దరిపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోకపోగా కేసును నీరుగార్చడానికి ప్రయత్నం చేయడం గర్హనీయం. ఏ సంబంధమూ లేనివారిని ఆ కేసులో ఇరికించడం ద్వారా అసలు దోషులను రక్షించే ప్రయత్నం చేయడం దుర్మార్గం.

రాష్ట్రంలో కూడా మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టి రాజకీయ లబ్ది పొందాలని మతతత్వ శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. ఈ శక్తుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

కేంద్ర ప్రభుత్వం వెంటనే అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి ప్రతినిధులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి. ప్రజలంతా సంయమనంతో వ్యవహరించి శాంతిని కాపాడాలని, ప్రజాతంత్రవాదులు, లౌకికవాదులు ఈ విద్వేష చర్యలను ఖండించాలని వామపక్ష పార్టీలు కోరుతున్నాయి.

| | | |
|---|---|---|
| **(వి.శ్రీనివాసరావు)**<br>సిపిఐ(యం) | **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(జాస్తి కిషోర్‌బాబు)**<br>సిపిఐ(యంఎల్) | **(కాటం నాగభూషణం)**<br>యంసిపిఐ(యు) | **(యన్.మూర్తి)**<br>సిపిఐ(యంఎల్) లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్. అమర్‌నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ |